సీరియల్

వి.యస్.రావ్

(గత సంచిక తరువాయి)

అతని మొహం భయంకరంగా వుంది. ముక్కు మీద ఎర్రటి పుండు చుట్టతో కాల్చిన గాయం. రెండు చెంపల మీదా కత్తిగాట్లలా, గడ్డకట్టిన రక్తం, వెంట్రుకల్లోంచి స్పష్టంగా అవుపిస్తోంది. గోడకి వీపు అనించి నిలబడ్డ ధర్మరాజు చేతులు రెండూ పైన, గోడకి వున్న రింగులో బంధించబడ్డాయి. ఛాతీమీద చొక్కా రక్తంచారలతో భయానకంగా వుంది. మనోజ్ చూపులు ధర్మరాజు పాదాలవైపు దిగాయి. పదివేళ్ళ కొసలూ రక్తంతో ఎర్రగా మెరుస్తున్నాయి. పాదాల చుట్టూ రక్తం, చల్లిన కుంకుమలా వుంది. ధర్మరాజు చిత్రవధ అనుభవించాడు....

మనోజ్ రివాల్వర్‌ని ముందుకి చాపి, అతనివైపు నడిచాడు.

క్షణంలో ధర్మరాజు కళ్ళల్లో ప్రేతకళ ప్రత్యక్షమయ్యింది. మనోజ్ అతన్ని చిరునవ్వుతో చూశాడు. ధర్మరాజు కళ్ళల్లో భయం మంటలా అవుపిస్తోంది. వాచిపోయి, రక్తసిక్తంగా వున్న అతని పెదవుల సందులోంచి నాలుక ఇవతలికి సాగింది.

“భయపడకు! మాట్లాడకు!” మనోజ్ మెల్లిగా అన్నాడు. “దాని తాళంచెవి ఎక్కడుందో తెలుసా?” అతని చేతులను బంధించిన బేడీని చూపిస్తూ అడిగాడు మనోజ్.

“వాడి దగ్గరుంటుంది....” ధర్మరాజు మెట్లవేపు తల కదిలిస్తూ అన్నాడు. అతని కంఠం అరగంట ఆపకుండా ఏడ్చిన పసివాడి కంఠంలా బొంగురుగా వుంది.

మనోజ్ వెనుదిరిగాడు. మెట్లెక్కి గార్డు చేతుల కింద చేతులు దూర్చి, నిమిషంలో లోపలికి లాక్కొచ్చాడు. తన కాళ్ళదగ్గర వెల్లకిలా పడున్న గార్డుని ధర్మరాజు హీనంగా చూస్తున్నాడు. అతని బెల్టు పాకెట్ లోంచి చిన్న తాళాన్ని తీసుకుని మనోజ్ పైకి లేచాడు. ధర్మరాజు కళ్ళు అతని కదలికల్ని ఆశగా కనిపెడుతున్నాయి. మనోజ్ గోడవారగా నిలబడి, మునివేళ్ళమీద పైకి లేచాడు. క్షణంలో తాళం క్లిక్కుమంది.

విడుదల పొందిన తన చేతుల్ని ప్రేమగా ఒకసారి చూసి, ధర్మరాజు మనోజ్ వైపు కృతజ్ఞతతో చూశాడు. అతని పెదవులు కదిలాయి. మనోజ్ మాట్లాడవద్దన్నట్టు అతనికి సైగ చేశాడు. కొద్దిగా తూలి, ధర్మరాజు నిలదొక్కుకున్నాడు. మనోజ్ కింద పడున్న గార్డువైపు చూసి, కదలబోయాడు. ధర్మరాజు కిందికి వంగాడు. అమాంతం గార్డుని రెండు చేతుల్తో పైకెత్తి, గోడకి

అన్ని నిల బెట్టాడు.

"వీడి చేతులకి బేడీలు తగిలించాలి!" బొంగురు కంఠంతో అన్నాడతను.

మనోజ్ అతన్ని ఆశ్చర్యంతో చూశాడు. ఎన్నాళ్ళుగానో బందీగా, చిత్రవధ అనుభవించిన ధర్మరాజు శక్తిని అతను లోలోపలే మెచ్చుకున్నాడు. ధర్మరాజు పైకెత్తి పట్టుకున్న గార్డు చేతులచుట్టూ బేడీలు బిగించాడు. తాళాన్ని గార్డు బెల్టు పాకెట్ లోకి తోశాడు.

"కమాన్ .... వెళ్ళాలి .... !" మనోజ్ కదలబోయాడు.

"బ్రదర్! నువ్వెవరు?" ధర్మరాజు కదలకుండా ప్రశ్నించాడు.

"తరవాత ....కమాన్!" మనోజ్ ముందుకి నడిచాడు.

ఫట్ మన్న శబ్దం అతన్ని ఆపింది. మనోజ్ ఆశ్చర్యంతో తిరిగి చూశాడు. గార్డు మొహం రక్తసిక్తంగా వుంది. ముక్కులోంచీ, నోట్లోంచీ రక్తం కాలువలు కట్టింది. ధర్మరాజు తన పిడికిలి పనితనాన్ని సంతృప్తికరంగా చూస్తున్నాడు.

"యూ బ్రూట్, కమాన్!" మనోజ్ చిన్నగా అరిచాడు. ధర్మరాజు అతన్ని చిరునవ్వుతో చూశాడు. జోరుగా నడుస్తున్న మనోజ్ ని అనుసరించాడు. మనోజ్ చెయ్యి స్విచ్చిని తాకింది. చీకటి నేలమాళిగని గొంగళిలా కప్పింది.

నడవ ముందు యింకా నిద్రలో వున్న గార్డుదగ్గర ఆగబోయిన ధర్మరాజుని ముందుకు లాగుతూ మనోజ్ మెట్ల వైపు దారితీశాడు. ధర్మరాజు తడబడే అడుగుల్ని నిర్లక్ష్యం చేస్తూ నడవసాగేడు.

"పైపమ్మట కిందికి పాకాలి. ఆ పని చేయగలవా?" మనోజ్ ప్రశ్నించాడు.

"పంజరంలోంచి విడిపించావు. ఇప్పుడు వెయ్యి ఏనుగుల బలం వచ్చింది. పాకడం కాదు; కావలిస్తే దూకు తాను!" ధర్మరాజు సగర్వంగా అన్నాడు. పిట్టగోడ దగ్గర ఆగి, మనోజ్ ధర్మరాజువైపు సైగ చేస్తూ అటు వైపు దిగాడు. క్షణంలో గబగబా కిందికి జారి పాగాడు.

• • •

కారు ఎనభై కిలోమీటర్ల వేగంతో దూసు కెళ్తోంది. మనోజ్ పదకొండోసారి వెనుదిరిగి చూశాడు. రోడ్డు ఖాళీగా వుంది. తమని యెవరూ వెంటాడ్డం లేదు.

"ధర్మరాజా! పైకి లేచి, సీటుమీద కూచో!" మనోజ్ హెచ్చరించాడు.

ధర్మరాజు సీటుమూలకి చేరగిలబడి, పొడుగ్గా నిట్టూర్చాడు

"ఇక వెలుతురు చూడలేననుకున్నాను. దేవుడిలా వచ్చి. తప్పించావ్ బ్రదర్! ఎవరు నువ్వు?"

"నువ్వు పిలుస్తూనే వున్నావుగా?" మనోజ్ నవ్వుతూ అన్నాడు. "ధర్మరాజా! వాళ్ళకి యేదేనా చెప్పావా?"

ధర్మరాజు బొంగురుగా నవ్వాడు. "చెప్తే బతికేవాణ్ణనుకున్నావా? మననుంచి తనకి అవసరమైంది తెలుసుకున్నాక శత్రువుకి మన అవసరం తీరిపోతుంది. మరు క్షణం మన ఆయుష్షూ తీరిపోతుంది! గోళ్ళు పీకినప్పుడూ వొంటిమీద కత్తితో నెత్తురు కాలువలు పుట్టించినప్పుడూ, గుండు సూదులు గుచ్చినప్పుడూ అరవడానికి

తప్ప మనం నోరు తెరవలేదు!" అన్నాడతను సగర్వంగా.

మనోజ్ వొళ్ళు వొకసారి జలదరించింది. "ధర్మరాజా, నీ మిత్రులిద్దర్నీ యెక్కడ బంధించారో నీకు తెలుసా?"

"తెలుసు...."

అసంకల్పితంగా మనోజ్ కారుని స్లో చేశాడు. "ఎలా తెలుసు?"

"ఆ దొంగ వెధవల్ని, పిరికిపందలు నన్ను గోడకి తాపడం చేసినప్పుడు, నోరు మూసుకున్నా గానీ, చెవులు మూసుకోలేదు. టార్చర్‌తో అలసిపోయాక, నాలుగయిదుసార్లు స్పృహ తప్పినట్టు నటించాను. నన్ను నజ్జు నజ్జు చేసిన యిద్దరు 'టార్చర్ ఎక్స్‌పర్ట్స్' మాట్లాడుకుంటూంటే విన్నాను. "ఇక అక్కడికి వెళ్ళాలి. ఆ సన్నాసులూ వీడిలాగే మొండిపిండాలవుతే టార్చర్‌తో మనం అలసిపోవాల్సిందే!" అన్నాడొకడు, ఒకసారి. వాడి అసిస్టెంట్ యెక్కడికని అడిగాడు. అప్పుడు వాడు చెప్పాడు."

"ఎక్కడ?" మనోజ్ ప్రశ్నించాడు.

"ఎందుకు? తప్పించడానికా? నా వొళ్ళంతా కాలిన రబ్బరులా వుంది. నేను రాలేను...." ధర్మరాజు బొంగురుగా అన్నాడు.

"వస్తానన్నా నిన్ను రానివ్వను! ఎక్కడ చెప్పు!" మనోజ్ ఆత్రంగా అంటూ కారుని ఆపేశాడు

"ఆపకు! పోనీ....ఇంకా మనం మన ఎల్లలు చేరుకోలేదు. చెప్తాను!" కంగారుగా అంటూ ధర్మరాజు

చెప్పడం ప్రారంభించాడు. చెవులు రిక్కించి వింటూ మనోజ్ కారుని పోనిచ్చాడు.

* * *

రోడ్డువారగా వున్న చెట్టుకింద దట్టంగా పరుచుకున్న చీకట్లో మనోజ్ కార్ని ఆపాడు.

రేడియం డయల్ వాచీ చూసుకున్నాడు. పన్నెండూ ఇరవై. తన నిర్ణయం ప్రకారం మరో పదినిమిషాలు ఆగి బయల్దేరాలి. సిగరెట్ వెలిగించి, అతను విశ్రాంతిగా వెనక్కి వాలాడు.

ఈసారి తను ఎంతమందిని ఎదుర్కోవాలో అతనికి తెలీదు. మనుషులకి తోడు ఇక్కడ ఆల్సేషియన్లు, బుల్ డాగూ వున్నాయి! మనుషుల్ని, కుక్కల్నీ లొంగదీయడానికి అవసరమైన సరంజామాని అతను చాలా జాగ్రత్తగా సమకూర్చుకున్నాడు. తను విడిపించడానికి వెళ్లే వ్యక్తి, స్పృహలో వుంటాడో లేడో, తెలీదు. అంచేత అతని జేబులో స్మెల్లింగ్ సాల్టుకూడా వుంది.

సిగరెట్ని కిందికి గిరాటేసి, మనోజ్ కార్లోంచీ దిగాడు. డోర్ని తోసి, జోరుగా నడకసాగేడు.

గతరాత్రి ధర్మరాజు తప్పించబడటం జంబూకేశ్వరంలో కలవరం పుట్టించి వుంటుంది. తను బంధించిన వ్యక్తుల్ని, భవిష్యత్తులో విరూపాక్షరావు పరువుతీసే సాక్షుల్ని తప్పించే ప్రయత్నం ప్రారంభమైందని గ్రహించాక, అతను కాపలాను కట్టుదిట్టం చేస్తాడు. తతిమ్మా ఇద్దర్ని తప్పించడం అంత సులభంకాదు! అయినా తప్పదు. వాళ్ళని విడిపిస్తేగానీ, తను తన శత్రువును త్వరగా పట్టుకోలేడు!

కోటగోడలా వున్న కాంపౌండ్ వాల్ వెనక ఇరుకు

సందులో చీకట్లో అతను నిలబడ్డాడు. గోడవతల ఎత్తుగా పెరిగిన అశోకవృక్షం సరిహద్దుకి జరిగాడు. లైట్ స్వెట్టర్ని రెండు చేతుల్తో పైకిలాగాడు. నడుంచుట్టూ, బ్యాండేజ్‌లా చుట్టిన నైలాన్ రోప్‌ని గబగబా విప్పదీశాడు. సన్నటి నైలాన్ తాడు చాలా బరువు మోస్తుందని అతనికి తెలుసు.

తాడు పొడుగునా, అడుగుదూరంలో మధ్యలో వుండేలా ముళ్ళు వేశాడు. ముడి లేకపోతే చేతికి పట్టు దొరకదు. బెల్టు మధ్యలో ఇరుక్కొని వేళ్ళాడుతున్న కొక్కాన్ని తాడుకొసకి గట్టిగా, జాగ్రత్తగా ముడేశాడు.

చీకటికి అలవాటుపడ్డ కళ్ళతో పైకి చూశాడు. కాంపౌండ్ వాల్ మీద, ఇతరులవైపుకి వాల్చి బిగించబడిన రెయిలింగ్ గీతలా అవుపిస్తోంది. రెయిలింగ్‌నీ, గోడపైభాగాన్నీ కలుపుతూ ముళ్ళతీగ మెష్. మెష్‌లో కరెంట్ వుండదు! ట్రాన్స్‌ఫార్మర్‌ని తనే ఆఫ్ చేశాడు.

తాడుని రింగులా చుట్టి, చేత్తో పట్టుకుని మనోజ్ గురిచూశాడు. వెనక్కి జరిగిన అతని చెయ్యి లాఘవంగా పైకిదూసుకెళ్ళింది. కొక్కెం తగిలించిన భాగం కాంపౌండు వాల్ లోపలికి పడింది. కొక్కెం గోడకి కొట్టుకుని చిన్నగా చప్పుడు చేసింది.

లోపలి వాళ్ళకి చప్పుడు వినిపించి వుంటుందా? ఆలోచిస్తూ మనోజ్ నైలాన్ రోప్‌ని మెల్లిగా లాగసాగేడు. కాసేపు తరువాత తాడు కదలడం మానేసింది. కొక్కెం రెయిలింగ్‌కి తగుల్తూ చిన్న చప్పుడు చేసింది. ఒకేసారికి తన ప్రయత్నం ఫలించింది.

మనోజ్ ఇటూ అటూ చూశాడు. తనలాంటి నిశా

చరులు ఎవ్వరూ లేరు!

మనోజ్ రెండు చేతుల్తో తాడు పట్టుకుని బూట్లని గోడకి ఆనించి గబగబా పైకి ఎక్కసాగేడు. మూడు నిమిషాల్లో, రెయిలింగ్ అతని చేతికి తగిలింది, గోడమీద కత్తుల్లా వున్న గాజు పెంకులు తగలకుండా జాగ్రత్తపడుతూ తల గోడపైకి చాపి, లోపలికి చూశాడతను. కాంపౌండంతా చీకటితో నిండింది. చీకట్లో కాపలా కాయడం మనుషులకి కష్టం కావొచ్చు. కానీ కుక్కలకి, బాగా ట్రెయినప్ చేయబడిన కుక్కలకి చీకటి అడ్డురాదు!

మనోజ్ రెయిలింగ్ గోడమీద పిల్లిలా, నల్లపిల్లిలా కూచున్నాడు. నైలాన్ తాడుని తోటలోకి లాగి, వదిలాడు. కొక్కాన్ని తిరగేసి రెయిలింగ్ కి తగిలించాడు. శరీరాన్ని కిందికి సరఫరా చేసి, చకచకా కిందికి దిగసాగేడు.

కిందికి జారుతున్న మనోజ్ తటాలున ఆగాడు. కిందికి, తను పాదాలు మోపబోయే జాగాలోకి కళ్ళు చించుకుంటూ చూశాడు. చీకటి కాటుక తప్ప కళ్ళకి ఏమీ కనిపించడంలేదు. మెడనుంచీ వీపుగుండా కారసాగిన చెమట చల్లగా తగిలిందతనికి. పట్టుకుంటే ప్రాణాలు తీసేదాకా వదలని కుక్కల గురించి ఆలోచన ఆందోళనని పుట్టిస్తోంది.

తెగించి, ధైర్యంగా మనోజ్ కిందికి దిగేశాడు. తటాలున గోడకి ఆనుకుని, తోటలో చెట్టులా నిలబడి పోయాడు. ఊపిరి వొగుర్పు రూపంతో అతనిలోంచి బైటపడుతోంది. నడుముకి చుట్టిన దళసరి మఫ్లర్ లాంటి గుడ్డని ఎడంచేతికి బంతిలా చుట్టాడు. కుడిచేతిని తయారుగా జేబులో వుంచుకున్నాడు. అటూ, ఇటూ

చూశాడు. ఏ ఆకారాలూ కనిపించడంలేదు. ఏ శబ్దాలూ వినపడ్డంలేదు. అదృష్టం తనవైపే వుంది! కుక్కలు యెక్కడో విశ్రాంతిగా పడుకున్నట్టున్నాయి...

ధర్మరాజు వివరించిన బంగళా ప్లానుని గుర్తుచేసుకుంటూ ఎడమవైపు తిరిగి నిశ్శబ్దంగా నడవసాగేడు. పచ్చగడ్డి అడుగుల శబ్దాన్ని మింగేస్తోంది. తోటలోంచీ బంగళావైపే సాగుతున్న మెట్లు లీలగా దూరంలో అవుపిస్తున్నాయి. కిటికీల్లోంచీ వెలుతురు కనిపించడంలేదు. అందరూ నిద్రపోతున్నారా?

అడుగులేస్తున్న మనోజ్ తటాలున ఆగాడు. చెవులు రిక్కించి కుడివైపుకి తిరిగిచూశాడు. గడ్డిలో యేదో చప్పుడు మెత్తగా వినిపిస్తోంది. మనోజ్ ఊపిరి బిగబట్టాడు. పదడుగుల దూరంలో రెండడుగుల ఎత్తులో యేదో ఆకారం వేగంగా కదులుతోంది; తనవైపు. ఆల్సేషియన్! మనోజ్ గుండె వేగంగా కొట్టుకోడం ప్రారంభించింది. కుక్కకి తన ప్రతి కదలికా చక్కగా కనిపిస్తూంది.

మనోజ్ మెల్లిగా, మెల్లిగా కిందికి వంగాడు. ఎడం చేతిని బాగా ముందుకి చాచాడు. అతని జేబులో కుడి చేతి వేళ్ళు ఉద్రేకంతో కదులుతున్నాయి. ఆల్సేషియన్ వొగర్చడం అతనికి స్పష్టంగా వినిపిస్తోంది.

మూడడుగుల దూరంలో వేగం తగ్గించిన ఆల్సేషియన్ చిరుతపులిలా అతనివేపు లంఘించింది. తన గొంతుక వైపు దూసుకొస్తున్న ఆల్సేషియన్ మూతికి నేరుగా ఎడమచేతిని కదిల్చాడు మనోజ్. ఆల్సేషియన్ పళ్ళ మధ్య అతని ఎడమచెయ్యి ఇరుక్కుంది.

అదే క్షణంలో అతని కుడిచెయ్యి జేబులోంచి ఇనప

తలికి నూకింది. అర చెయ్యి అల్సేషియన్ ముక్కుమీద అలిచిప్పలా కప్పింది. మనోజ్ అర చేతికీ, అల్సేషియన్ ముక్కుకీ మధ్య క్లోరోఫామ్‌తో తడిపిన రుమాలు తగులుకుంది. మనోజ్ ఊపిరి పీల్చుకోవడం యెప్పుడో ఆపేశాడు....

చేతికి చుట్టిన గుడ్డ చుట్టూ బిగుసుకున్న పళ్ళు వదులవుతున్నాయి. అల్సేషియన్ మెల్లిగా గడ్డిమీదికి వాలింది. మనోజ్ రుమాలును కుక్క ముక్కుమీదే వదిలేసి దూరంగా జరిగాడు. క్షణంలో ఎడమ చేతిని కప్పిన గుడ్డని వూడదీశాడు, జేబులో దోపుకున్నాడు. సొగిలపడిన కుక్క కాళ్ళని పట్టుకుని, లాక్కుంటూ వెళ్ళాడు. క్రోటన్ చాటున దాన్ని వదిలేసి, చకచకా మెట్లవైపు అడుగులేశాడు.

రెండు అల్సేషియన్స్ వున్నట్టు తను తెలుసుకున్నాడు. రెండోది యెక్కడుంది? వేగంగా వినబడుతున్న మెత్తటి చప్పుడు అతని అనుమానాన్ని తీర్చింది. ఇరవై అడుగుల దూరంలో మరో నీడ తనవేపు పరుగెడుతూ వస్తోంది. మనోజ్ విగ్రహంలా అయిపోయాడు.

"రాకీ!" బంగళా ముందునుంచి బిగ్గరగా వినిపించిన కేక అతన్ని హడలగొట్టింది. "రాకీ, కమాన్!" మళ్ళీ అరిచారు ఎవరో.

మనోజ్ రెప్ప వేయకుండా చూస్తోన్నాడు. క్షణకాలం తటపటాయించి రాకీ వెనక్కి తిరిగి పరిగెడుతూ మలుపు దగ్గర అదృశ్యమైంది.

మనోజ్ నిట్టూరుస్తూ కదిలాడు. రాకీని పిలిచి, తన ప్లాన్‌ని పాడుచేసిన వ్యక్తిని తిట్టుకుంటూ మెట్లవైపు

పరుగుతీశాడు. రెండు మలుపులు తిరిగిన మెట్లని వేగంగా ఎక్కేసి ఒక తలుపు ముందు ఆగాడు.

అతని ఎడమ అరచెయ్యి తలుపుమీద ఆనింది. మెమ్మదిగా, శబ్దంగా తలుపుని తోశాడతను. ఊహాతీతంగా, అతన్ని ఆశ్చర్యపరుస్తూ తలుపు తటాలున లోపలికి జరిగింది!

• • •

మనోజ్ మెదడులో యేదో మెరిసింది. చేత్తో తాకగానే తలుపు బార్లా తెరుచుకోదు....

"వెల్‌కమ్!" అందో కంఠం ఎగతాళిగా.

తలుపు స్థానంలో ప్రత్యక్షమైన ఆకారాన్ని మనోజ్ ఆశ్చర్యంతో, ఆందోళనతో చూశాడు. రివాల్వర్ వున్న కుడిచెయ్యి తన ముందు లేకుండా, పక్కన వేళ్ళాడుతున్నందుకు అతను సంతోషించాడు. ఎదురుగా చీకటిలో నీడలా నించున్న ఆకారం చేతిలో వున్న ఆయుధం తనవైపే గురి చూస్తోందని అతను గమనించాడు.

మనోజ్ నిట్టూర్చాడు. అతని చేతిలోని రివాల్వర్ కొసపైకి లేస్తోంది; కదలిక తెలీకుండా.

"రివాల్వర్ కిందపడేయ్. చేతులెత్తు. తిక్కవేషాలేస్తే నా రివాల్వర్ తూటా నీ పొట్టని జల్లెడలా చేస్తుంది!" నీడ హెచ్చరించింది.

మనోజ్ ఎడమచెయ్యి మెల్లిగా గాలిలోకి లేచింది. కుడిచెయ్యి రివాల్వర్ని పడేసే ప్రయత్నంలో కొద్దిగా కదిలింది. ట్రిగ్గర్‌ని అనుకుని వున్న చూపుడువేలు కదిలింది. చిన్నగా చప్పుడయింది. రివాల్వర్ కిందికి జారి, శబ్దం చేసింది. అదే క్షణంలో మనోజ్ ఎడమవైపుకి గెంతే

నవ్వు చిన్నగా వినిపిస్తోంది...

మనోజ్ చీకట్లో స్తంభంలాగా కాసేపు నిలబడ్డాడు.

నవ్వు యెక్కణ్ణుంచి వస్తోంది? మెల్లిగా గోడ వారగా జరిగా డతను. ఎడమచేత్తో తేలిగ్గా గోడని తడవసాగాడు. సిమెంట్ గోడ నునుపుగా తగులోంది....

చేతికి అందినంత మేర తడివి, మనోజ్ కొంచెం ముందుకి జరిగాడు. గోడని స్పృశిస్తూ అతని అరచెయ్యి కొంచెం దూరం జరిగి ఆగింది. ఇందాకటి స్పర్శలో, ఈ క్షణంలోని స్పర్శలో తేడా తెలుస్తోందతనికి. అరచేతికింద, చల్లదనం యిందాకటికన్నా యెక్కువగా వుంది ఇందాకా తను అరచేత్తో గోడని తాకాడు. ఇప్పుడు గోడతో సమానంగా వున్న లోహాన్ని తాకుతున్నాడు!

లోహంతో తయారుచేయబడిన తలుపుముందు తనున్నట్టు మనోజ్ అర్థం చేసుకున్నాడు. గోడని లోహం కలుస్తున్న చోట వుండే అతుకుకోసం అతని వేళ్ళు జాగ్రత్తగా తడిమాయి. స్పర్శలో తేడా తప్ప, మరో తేడా అతని చేతికి తగలలేదు. గోడలో తలుపు వున్నా, సులభంగా కనిపించకుండా వుండేలా యేర్పాటు చేయబడిందా? 'ఎయిర్ టైట్'గా వున్న తలుపుగుండా తన్న లోపలి నవ్వు యెలా వినిపించింది? మనోజ్ క్షణంలో ఒక నిశ్చయానికి వచ్చాడు.

కొనగోళ్ళతో మెల్లిగా తట్టాడు. లోహం చప్పుడు సన్నగా వినపడింది. పక్కన తట్టాడు. శబ్దం డల్‌గా వుంది. కాంక్రీట్ గోడ....

లోహ భాగంమీద అరచేతిని వుంచి మెల్లిగా తోశా

శాడు.

కానీ అతను ఊహించినట్టు జరగలేదు. ఆ వ్యక్తి చేతి లోని రివాల్వర్ పేలలేదు. రివాల్వర్ చప్పుడికి బదులుగా అరచేతో శరీరంమీద చరుచుకున్న చప్పుడయింది. తన గురి తప్పలేదు! రివాల్వర్ కి ఫిక్స్ చేసిన డార్ట్ ఆ వ్యక్తి కి మెడ ప్రాంతంలో గుచ్చుకుంది!

ఉద్రేకంతో మనోజ్ ముందుకి ఉరికాడు. శక్తివంత మైన డార్ట్ మూలంగా, ఏమాత్రం ఆలస్యం లేకుండా అతనికి స్పృహ తప్పింది! కూలిపోతున్న ఆకారాన్ని రెండు చేతుల్తో ఆపాడు. అలాగే లాక్కెళ్ళి గోడ వారగా పడేశాడు. అతని చేతిలో ఇరుక్కున్న రివాల్వర్ని తీసి బెల్టులో దోపుకున్నాడు.

చకచకా అతని జేబులు గాలించాడు. రెండు తాళం చెవులున్న రింగ్ ని తీసి తన చొక్కా జేబులో పడేసుకున్నాడు. ఆ తాళాలు యెందుకు పనికొస్తాయో ప్రస్తుతం తనకి తెలీదు....

గుమ్మం ముందు పడున్న తన రివాల్వర్ని అందుకుని తలుపు మూసి మనోజ్ ముందుకు కదిలాడు. పొడుగాటి నడవమ్మట నడుస్తూ చెవులు రిక్కించాడు. ఇందాకటి అడ్వెంచర్ పుట్టించిన కంగారుతో నాలుక ఎండిపోయి నట్టుంది. జేబులోంచి పెప్పర్ మెంట్ బిళ్ళతీసి నోట్లో దోపుకున్నాడు.

నడవ చాలా పొడుగ్గా వుంది. దూరంగా, చివర మసగ్గా వెలుతురు అవుపిస్తోంది. తనకి వున్నది అదొక్కటే దారి. పనయ్యేదాకా, దారి యెటుంటే తను అటు వెళ్ళాల్సిందే! మనోజ్ మరో పది అడుగులు నడిచాడు. తటాలున ఆగాడు. ఎడమవైపు నుంచి యేవో

డతను. ఏ మాత్రం శబ్దం రాకుండా తలుపు లోపలికి జరిగింది. ఊపిరి బిగబట్టి చేతిని ఇంకొంచెం తోశాడు. మసక వెలుతురులో లోపల్నుంచి అవుపించిందతనికి. అతని చేతి వొత్తిడితో తలుపు మరికొంచెం కదిలింది. జాగ్రత్తగా కంటిని ఆన్చి లోపలికి చూశాడతను....

“వచ్చేయి భగవాన్, టైమ్ వేస్టు చేస్తున్నావ్!” లోపల్నుంచి యెవరో పిలిచారు. ఎదురుగా గోడవారగా వున్న టేబుల్ ముందు యిద్దరు కూచున్నారు. తమ అనుచరుడు భగవాన్‌ని పిలుస్తున్నా డొకతను. తను అవతలి గదిలో నిద్రపుచ్చిన వ్యక్తి భగవాన్ అయ్యుండాలి. మనోజ్ ధైర్యంగా తలుపును అరడుగు దూరం తోశాడు....

ఇద్దరు వ్యక్తులు డ్రింక్ తాగుతున్నారు. టేబుల్ మీద వెలుగుతోన్న కొవ్వొత్తి వాళ్ళని నీడల్లా చూపిస్తోంది....

“నేను చెప్పానా? ఎవ్వడూ రాలేదు. రాకీ, రైకా కాంపౌండ్ లోకి అడుగెట్టిన వాణ్ణి పీలికలు చేసేస్తాయ్! నువ్వు అనవసరంగా కంగారుపడుతున్నావ్! బాటిల్ ఖాళీ చేద్దాం త్వరగా, కమాన్!” రెండో వ్యక్తి నవ్వుతూ అన్నాడు.

ఇద్దరూ తలుపువైపు ఇంకా తిరిగి చూడనందుకు మనోజ్ ఆశ్చర్యపోతూ తలుపుని ఇంకొంచెం తోశాడు. టేబుల్ చివర ఇద్దరు కూచున్నారు. ఇద్దరి చేతుల్లోనూ గ్లాసులున్నాయి. వాళ్ళముందు టేబుల్ మీద రెండు ప్లేట్లూ, ఒక బాటిల్, వాటర్ జగ్ వగైరా సరంజామా వుంది.

టేబుల్ చివర వున్న వస్తువులమీద మనోజ్ దృష్టి

కేంద్రీకరించబడింది. రెండు రివాల్వర్లు, డాలుమీద కత్తుల్లా ఒకదానిమీదొకటి పడేయబడి వున్నాయి. తన వేపు తిప్పి చూచున్న వ్యక్తి ఎడమ చేతికి అవి దగ్గరగా వున్నాయి.

మనోజ్ మెల్లిగా అడుగులేయడం ప్రారంభించాడు. తలపైకెత్తి గ్లాసులోని ద్రవాన్ని నోట్లో వొంపుకుంటున్నాడు మొదట తనని లోపలికి రమ్మన్న వ్యక్తి. మనోజ్ కుడిచెయ్యి పైకి కదిలింది. రెండో వ్యక్తి కళ్ళు చిట్లిస్తూ తనవేపే చూస్తున్నాడని అతనికి తెలుసు. మనోజ్ తలుపునుంచీ వాళ్ళదాకా వున్న దూరంలో సగందాకా నడిచాడు.

క్షణంలో మనోజ్ చూపుడువేలు డార్టుగన్ ట్రిగ్గర్ని నొక్కింది. ఆ వ్యక్తి తటాలున తన మెడమీద ఎడమ చేత్తో చరుచుకున్నాడు. తన గురి తప్పలేదని మనోజ్ గ్రహించాడు. నాలుగు అంగల్లో టేబుల్ని సమీపించాడు. ఆ వ్యక్తి బలంగా టేబుల్ మీదికి వాలిపోయాడు. అతని తల తగిలి గ్లాసు చప్పుడు చేస్తూ పగిలింది.

అతని అనుచరుడు కంగారుగా చూశాడు. అతని చూపులు మెల్లిగా మనోజ్ వైపు తిరిగాయి. మనోజ్ టేబుల్ దగ్గరగా ఆగాడు. ఆ వ్యక్తి కంగారుగా కదిలాడు. అతని చెయ్యి రివాల్వర్ వైపు సాగింది.

• • •

"కదిలితే కపాలం పగులుంది!" మనోజ్ కంఠం అతని చేతిని మధ్యలో స్తంభింపజేసింది.

"నిలబడి, చేతుల్తో గది కప్పుని అందుకో!" మనోజ్ ఆజ్ఞాపించాడు. అతని చేతిలోని రివాల్వర్ కదలిక లేకుండా వుంది.

ఆ వ్యక్తి మెల్లిగా లేచాడు. అతని చేతులు పైకి లేచాయి. అతని కళ్ళు చింతనిప్పుల్లా మనోజ్ చేతిలోని రివాల్వర్ ని క్షణకాలం చూశాయి. మెల్లిగా చూపుల్ని మనోజ్ మొహంపైకి మళ్ళించాడతను,

"దారితప్పి వచ్చినట్టున్నావ్. కళ్ళు మూసుకుంటాను. తిరిగిచూడకుండా వెళ్ళిపో!" అన్నాడతను బొంగురుగా.

మనోజ్ అతన్ని చూస్తూ చిన్నగా నవ్వాడు. "దారి తప్పికాదు—మిత్రమా, వెతుక్కుంటూ వచ్చాను...." అంటూ టేబుల్ మీదున్న రివాల్వర్స్ని ఎడంచేత్తో అందుకని బెల్టులో దోపుకున్నాడు. అతని చేతిలోని రివాల్వర్ కొస తటాలున ఆ వ్యక్తి పొట్టకి మొరటుగా ఆనింది.

"ఇందాకా కళ్ళు మూసుకుంటానన్నావ్. శాశ్వతంగా కళ్ళు మూసుకునే ఉద్దేశం లేకపోతే, చెప్పినట్టు చేయాలి!" ఆ వ్యక్తి కళ్ళలోని విస్కీ మత్తును మింగేస్తూ ప్రత్యక్షమవుతున్న కంగారుని చిరునవ్వుతో చూస్తూ ఆగాడు మనోజ్. ఆ వ్యక్తి బరువుగా ఊపిరి పీల్చుకున్నాడు. రివాల్వర్ కొన అతని పొట్టలోకి మెత్తగా దిగింది.

"వాళ్ళిద్దర్నీ యెక్కడ దాచారు?" మనోజ్ తగ్గు స్వరంలో ప్రశ్నించాడు. నాలుకతో పెదవుల్ని తడుపుకున్నాడు.

మనోజ్ రివాల్వర్ని గునపంలా గుచ్చాడు. బాధతో అతను పళ్ళు ఇకిలించాడు. మనోజ్ అతన్ని కర్కశంగా చూశాడు. అతని యెడమచెయ్యి పాంటు జేబులోకి దూరింది.

"కుడి అరచేతిని నెమ్మదిగా టేబుల్ మీద పెట్టు!"

మనోజ్ ఆజ్ఞాపించాడు, ఎదురు మల్లికర్రతో పొడుస్తున్నట్టు, రివాల్వర్ తో అతన్ని పొడుస్తూ. కిడ్నీలోంచీ పొంగుకొస్తున్న నొప్పిని పళ్ళ బిగువుతో భరిస్తూ అతను అర చేతిని బల్లమీద ఆన్చాడు.

"ఎడమ అరచేతిని కుడిచేతిమీద బోర్లించు!" మనోజ్ కంఠం పిస్టల్ షాట్ లా వుంది. అతని ఎడమ చెయ్యి పుట్టలోంచి ఇవతలికి పాకుతున్న పాములా మెల్లిగా కదుల్తోంది.

అర్థంకానట్టు, అయోమయంగా చూస్తూ ఆ వ్యక్తి మనోజ్ చెప్పినట్టే ఎడమ అరచేతిని కుడిచేతిమీద బోర్లించాడు. చెమటలు క్రమ్ముతున్న మొహంతో ప్రశ్నార్థకంగా చూడసాగేడు.

మనోజ్ అతని కళ్ళల్లోకి తీక్షణంగా చూశాడు. క్షణంలో అతని చెయ్యి జేబులోంచి ఇవతలికి వచ్చింది. కత్తి మెరుపులా ఆ వ్యక్తి ఎడమ చెయ్యి వెనకభాగం మీద ఆనింది. ఉలిక్కిపడి అతను కిందికి చూశాడు. మనోజ్ పిడికిలి కత్తిపిడిచుట్టూ బలంగా బిగుసుకుంది.

అసంకల్పితంగా అతను చిన్నగా మూలిగాడు. అతని ఎడమచేతిమీద, కత్తి మొన కిందినుంచి రక్తం సన్నటి కాలువలా సాగుతోంది.

"నీలాంటి మొండివాళ్ళచేత పాట పాడించడం నాకిష్టం! ఈ కత్తి పదను గురించి నీకు తెలీదు. రెప్పపాటులో వెన్నలోంచి దూసుకెళ్ళినట్టు, నీ రెండు చేతుల గుండా దూరిపోయి టేబుల్ లోకి దిగేస్తుంది! ప్రూవ్ చేద్దామా?" మనోజ్ నవ్వుతూ ఆగాడు. అతని రెండు చేతులూ ఒకేసారి కొద్దిగా కదిలాయి.

అప్రయత్నంగా ఆ వ్యక్తి వొగిర్చాడు. "....వొద్దు! చెప్తాను ..." అతని కంఠం వణికింది.

"గుడ్. విభీషణ్, భారత్ యెక్కడున్నాడు?" మనోజ్ ప్రశ్నించాడు.

"చెప్పు తరవాత చూపించు! చెప్పినచోట వాళ్ళు లేకపోతే వాయిదాల పద్ధతిలో చేతులూ కాళ్ళూ తెగి పోతాయ్!" మనోజ్ హూంకరించాడు.

"నేల మాళిగలో...."

"అక్కడ ఇంకా ఎవరున్నారు?"

"ఎవ్వరూ లేరు..., అక్కడ వుండాల్సిన వ్యక్తి ఇందాకా బైటికెళ్ళాడు...."

"బుల్ డాగ్ యెక్కడుంది?" మనోజ్ ప్రశ్నించాడు.

అతని కళ్ళల్లోంచి ఒక్కసారి ఆశ్చర్యం తొంగి చూసింది. "మెయిన్ గేటు దగ్గర...." అతను తటాలున ఆపేశాడు. చేతిమీదికి మెల్లిగా దిగుతున్న కత్తిని కంగారుగా చూశాడు.

"బుల్ డాగ్ యెక్కడుంది?" రివాల్వర్ మీద తన బరువుని అన్చుతూ మనోజ్ మళ్ళీ అన్నాడు.

"ప్లీజ్ .... కదలకు ... కత్తి ... చెప్తా...." అతని కంఠం వణికింది. "బిల్డింగంతా తిరుగుతూ వుంటుంది.... ఇప్పుడు ఎక్కడుందో తెలీదు...."

"కమాన్.... నేలమాళిగకి వెళ్దాం. రివాల్వర్ నీ డొక్కలో నొక్కుతూ వుంటుంది. పిచ్చివేషాలేస్తే పొట్ట చిల్లుపడుతుంది!" మనోజ్ కొంచెం దూరంగా జరిగి, అతని చేతులమీంచి కత్తిని తీసేశాడు.

ఆ వ్యక్తి రక్తం కారుతున్న చేతిని అప్రయత్నంగా

చొక్కామీద అదిమాడు.

"రెండు చేతుల్నీ తలమీద భద్రంగా పెట్టుకో!" మనోజ్ నిర్దాక్షిణ్యంగా ఆజ్ఞాపించాడు. రివాల్వర్ కొన అతని అజ్ఞని ఆ వ్యక్తి డొక్కలోకి చేరవేసింది. ఆ వ్యక్తి కంగారుగా రెండు చేతుల్నీ నెత్తిమీద పెట్టుకున్నాడు.

"పద!"

పళ్ళు సందులగుండా ఊపిరి లాక్కుంటూ ఆ వ్యక్తి కదిలాడు. యెడమవైపు తిరిగి పది అడుగులు నడిచి, గోడ ముందు ఆగాడు. ఇద్దరి నీడలూ గోడమీద తెరలుగా పడ్డాయి. ఆ వ్యక్తి కాలు ముందుకి కదిలింది. చదరంగం డిజైన్‌లో వున్న గచ్చుమీద పాకుతూ, నల్లగడిమీద ఆనింది.

మనోజ్ అతని బూటుకాల్ని జాగర్తగా గమనిస్తున్నాడు. బూటుకాలిమీద ఒత్తిడి కొద్దిగా ఎక్కువైంది. గోడలో కలిసిపోయిన తలుపు శబ్దం చేయకుండా పక్కకి కదిలింది.

"తలుపుని అలాగే వదిలెయ్!" మనోజ్ హెచ్చరించాడు.

ఒక్కక్షణం తటపటాయించి ఆ వ్యక్తి కదిలాడు. చీకటి నుయ్యిలా వున్న నేలమాళిగలోకి దిగసాగేడు. కాసేపట్లో కాళ్ళకింద మెట్లు మాయమయ్యాయి.

రెండునిమిషాల తరువాత, 'జడ్' ఆకారంలో వున్న సన్నటి నడవని తను దాటినట్టు మనోజ్ గుర్తించాడు. కళ్ళూ, చెవులూ అలర్టుగా తమ పనులు నిర్వర్తిస్తున్నాయి. హఠాత్తుగా మనోజ్ కళ్లు మసక వెలుతుర్ని యెదుర్కున్నాయి, నడవ చివర ఆగాడు, ఆ వ్యక్తి.

అతని డొక్కలో ఇంకా గుచ్చుకునే వున్న రివాల్వర్ మీద వొత్తిడి యెక్కువ చేస్తూ మనోజ్ ముందుకి చూశాడు.

పదడుగుల దూరంలో, పెద్ద హాలు మధ్యలో పంజరంలా నాలుగువైపులా కటకటాలతో నిర్మించబడిన సెలు, రెండు పెద్ద కొవ్వొత్తుల కాంతిలో అతనికి కనిపిస్తోంది. కటకటాలు కాంక్రీటు ఫ్లోర్‌లోకి, కప్పులోకి దించబడి వున్నాయి. మధ్యలో, గొళ్ళేనికి పెద్ద తాళం వేళ్లాడుతోంది.

రెండు మానవాకారాలు పంజరంలో పడున్నాయి. చిరిగిపోయిన దుస్తులు. చిందరవందరగా వున్న క్రాపులు. మాసిన గడ్డాలు. నాలుగు ఎర్రటి కళ్ళు, తనవైపు చూస్తున్నాయి. ఆ కళ్ళల్లో విపరీతమైన భయం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

"తాళం తెరు! పద!" మనోజ్ అతని చెవిలో హెచ్చరించాడు.

"తాళం.... నా దగ్గర లేదు. భగవాన్ దగ్గరుంటుంది...." ఆ వ్యక్తి తడబడుతూ అన్నాడు. ఏదో భయంతో అతని కంఠం వణుకుతున్నట్టు మనోజ్ గుర్తించాడు. మొదట తనని అటకాయించి, 'వెల్‌కమ్!' అన్న వ్యక్తి జేబులోంచి తను తీసుకున్న తాళంచెవిని, ఎడంచేత్తో జేబులోంచి తీశాడు మనోజ్. ఆ వ్యక్తి నిజమే చెప్తున్నాడా?

"భగవాన్ జేబులోని తాళంచెవి ఇదే. దీంతో ఆ తాళం తెరవకపోతే గూబ పగులుతుంది! ఇదిగో తాళం తెరు!" అంటూ మనోజ్ తాళంచెవిని ముందుకు చాచాడు. "కుడిచెయ్యి మాత్రం కిందికి దించు!"

"నాది....ఎడమ చెయ్యి వాటం...." ఆ వ్యక్తి మెల్లిగా అన్నాడు.

మనోజ్ క్షణకాలం అనుమానిస్తూ ఆగాడు. అతను యేదేనా నాటకం ఆడుతున్నాడా? నిజమే చెప్తున్నాడా?

"ఆల్ రైట్, ఎడమ చెయ్యి దించు!"

ఆ వ్యక్తి ఎడమ చెయ్యి కిందికి దిగింది. మనోజ్ కొంచెం కదిలాడు. వణుకుతున్న ఆ వ్యక్తి ఎడమ చెయ్యి తాళం చెవిని అందుకుంది.

"ఊఁ, కానియ్!" మనోజ్ రివాల్వర్ని ముల్లుకర్రలా ఉపయోగించాడు. వశంతప్పి, అటూ ఇటూ కదులుతున్న తాళం చెవి, తాళంలోకి దూరింది. అతని చెయ్యి కొద్దిగా కదిలింది. తాళం క్లిక్కుమంది.

మనోజ్ చెయ్యి మెరుపులా కదిలి, కొమ్మని నరుకుతున్న కొడవలిలా ఆ వ్యక్తి మెడమీద బలంగా దిగింది. మనోజ్ దూరంగా జరిగాడు. ఆ వ్యక్తి చెట్టులా కిందికి కూలిపోయాడు.

మనోజ్ అటూ ఇటూ చూశాడు.

రెండువైపులా మెట్లు పైకి వెళ్తున్నాయి. తను వచ్చిన దారి కాకుండా ఈ పంజరంలోకి రెండు మార్గాలున్నాయి. ఆ మార్గాలు యెక్కడికి తీసుకెళ్తాయో తనకి తెలీదు. వచ్చిన దారమ్మట వెళ్ళిపోడం మంచిది!

* * *

మనోజ్ తాళాన్ని లాగి, గొళ్ళెం తీసి, బోను తలుపు తెరిచాడు. నాలుగు కళ్ళు అతన్ని ఆశ్చర్యంతో చూస్తున్నాయి. మనోజ్ బోనులోపలికి ప్రవేశించాడు.

(ఇంకావుంది)